కర్నూలు । నంద్యాల
వార్త
6 ఫిబ్రవరి , 2025 గురువారం పేజీలు 4

## మల్లన్న సన్నిధికి చంద్రుడి రాక..

- : తొలిసారి ముఖ్యమంత్రి పట్టువస్త్రాల సమర్పణ
- : ఈనెల 23న శివరాత్రి బ్రహోత్సవాలలో రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు
- : శ్రీగిరిపై మరోసారి మల్లన్న ఆశీర్వాదం కోసం వస్తున్న సిఎం
- : శ్రీశైల క్షేత్ర అభివృద్ధికి ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి కృషికి ఫలితం



**ఆత్మకూరు,ఫిబ్రవరి05,ప్రభాతవార్త:** ద్వాదశ జో ్యతిర్లింగ క్షేత్రం అష్టదశ శక్తిపీఠాలలో ఒకటైన శ్రీశైల క్షేత్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్నారు. ఫిబ్రవరి 19నుంచి మార్చి 1వతేది వరకు క్షేత్రంలో పెద్ద ఎత్తున్న మహశివరాత్రి బ్రహ్మోత్స వాలు జరగ నున్నాయి. ఈ నేపధ్యంలో ఈనెల 23వతేదిన ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి మహశివరాత్రి ఉత్స వాలలో భాగంగా శ్రీ బ్రహ్మారాంభిక సమేత మల్లికారు ్జనస్వామి అమ్మవార్లకు ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించేందుకు ముఖ్య మంత్రి రానున్నట్లు అధికారులు తెలిపారు. బ్రహోత్స వాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి పట్టువస్త్రాలు సమర్పించడం ఇదే తొలిసారి కావడం విశేషం. మరోవైపు శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి, శ్రీశైలం పుణ్యక్షేత్ర అభివృద్ధికి క్షేత్ర ప్రాశస్త్యాన్ని విస్తరించేందుకు చేసిన కృషికి ఫలితమే ముఖ్యమంత్రి పర్యటన అని మల్లన్న భక్తులు పేర్కొంటున్నారు. ఏడాది రోజుల వ్యవదిలోనే రెండు పర్యాయాలు శ్రీశైల క్షేత్రాన్ని సందర్శించి స్వామి అమ్మవార్లను దరి ్శంచుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలిసారి ముఖ్యమంత్రి హోదాలో బ్రహ్మోత్స వాలో భాగంగా మల్లికార్జునస్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించేందుకు విచ్చేయడం విశేషం. ముఖ్యమంత్రి రాక సందర్భంగా క్షేత్ర అభివృద్ధికి మరిని నిధులు మంజూరు అయ్యే అవకాశం మెండుగా ఉందని భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మహశివరాత్రి బ్రహోత్స వాలు నెల రోజుల ముందరనే శ్రీగిరిపై భక్తుల సందడి అధిక సంఖ్యలో కనిపిస్తుంది. దేశంలోనే ఎంతో ప్రసిది గాంచిన శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ఏ ముఖ్యమంత్రి ఇవ్వలేని అమ్మవారికి మరోసారి చంద్రబాబు నాయుడు మొదటి సారిగా వస్త్రాలు సమర్పించి మల్లన్నసా ్వమి ఆశీర్వాద దర్శన భక్తిలో ఉండడం మల్లన్నస్వామి భక్తులకు ఆనందం కలిగించింది.

## ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండండి

**: సానుకూల దృక్పథంతో వ్యవహరించండి : జిల్లా కలెక్టర్**

**నంద్యాల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త ప్రతినిధిః** బాధ్యతలు స్వీకరించిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజలతో అనుకూల దృక్పథం కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి వెల్లడించారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ లో లైఫ్ కోచ్ మోటివేషన్ స్పీకర్ డాక్టర్ ఎన్.రాంబాబు నిర్వహించిన స్ట్రెస్ మేనేజ్మెంట్, పాజిటివ్ థింకింగ్ పై జిల్లా అధికారులకు, ఉద్యోగులకు ఏర్పాటుచేసిన ఓరియంటేషన్ అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. డిఆర్ఓ రామునాయక్, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లీలావతి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులపై ప్రజలు ఎంతో నమ్మకంగా ఉంటారని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజలతో అనుకూల దృక్పథం కలిగి సత్స ంబంధాలు పెంచుకోవాలన్నారు. ప్రజలతోపాటు, ప్రజాప్రతినిధులు, క్రింది స్థాయి సిబ్బందిని సమన్వయం చేసుకొని ప్రభుత్వం జారీ చేస్తున్న సర్వీసులను మెరుగైన రీతిలో ప్రజలకు అందించేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పరంగా ఏదేని అంశం తనకు సంబంధించినది కాదని త్రోసిపుచ్చకుండా ప్రజలకు ఏ రీతిలో సర్వీసులు అందించగలమో ఆలోచించి మానవతా దృక్పథంతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సహ ఉద్యోగులు, క్రింది స్థాయి సిబ్బంది ఉన్నతాధికారులతో సత్స ంబంధాలు కలిగి షట్ చక్ర బంధంతో పనులు చేస్తే విజయాలు సాధ్యమవుతాయని కలెక్టర్ తమ అభిప్రాయాన్ని వెల్లబుచ్చారు. మనం చేసే ఉన్నతమైన ఆలోచననే ఫలితాలను తీసుకొస్తాయని కలెక్టర్ స్పష్టం చేశారు.అనంతరం లైఫ్ కోచ్ అండ్ మోటివేషన్ స్పీకర్ డాక్టర్ ఎన్. రాంబాబు మానసిక ఒత్తిడి, శారీరక ఒత్తిడి తగ్గించుకునే అంశాలపై క్షుణ్ణంగా వివరించారు.




## రోడ్డు ప్రమాదాలకు.. నివారణలు లేవా..!?

- విస్తరణ లేకనే .. తరుచూ ... ప్రమాదాలు
- రెప్పపాటుతో .. ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయి..!
- నెల రోజుల వ్యవధిలో .. 13 మంది దుర్మరణం
- ప్రమాదాలకు జోన్‌గా మారిన రహదారులపై .. పోలీసుల చర్యలు శూన్యం
- కూటమి పాలకులూ.. ఇక నైనా స్పందించండి..!!





వామ్మో .. ఆ రోడ్డుపైన ... ప్రయాణమా.. డ్రైవర్ అన్నా జరభద్రం .. అంటూ ఆ మార్గం దాటే వరకు ఈ మార్గం వైపు నుంచి వెళ్లే వారంతా ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణీకులు గమ్యస్థానాలను దాటాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రమాదాల సంఘటలన్నీ కోడుమూరు నుంచి కొత్తూరు గ్రామ రహదారిలోనే గత నెల 2వ తేది నుంచి ఈ నెల 4వ తేది వరకు జరిగిన రోడ్డు ప్రమాదాల బారిన 13 మంది దుర్మరణం పాలైన వారిలో అధిక శాతం కోడుమూరు పట్టణంకు చెందిన వారే అధికంగా మృత్యువాతకు గురయ్యారు. వరుస రోడ్డు ప్రమాదాల బారిన మృతి చెందుతున్నడంతో కోడుమూరు ప్రజలు ఆ మార్గం వైపు వెళ్లాలంటే జంకుతున్నారు.


ఫైల్ ఫోటో

**కోడుమూరు,ఫిబ్రవరి 5, ప్రభాతవార్త ః** ఇప్పటికే కొంత మ ంది కోడుమూరు నుంచి కొత్తూరు గ్రామ రహదారి కాకుండా ప్రత్యామ్నయ మార్గాలను ఎంచుకుంటు న్నారు. ఇదంతా కోడుమూరు నుంచి కర్నూలు వెళ్లే ప్రధాన రహదారిలో రోడ్డు ప్రమాదాలన్నీ పది కిలోమీటర్లలోపే జరుగుతున్నడం గమనార్హం. ఇలా రెప్పపాటులో జరిగే రోడ్డు ప్రమాదాల వల్ల ప్రయాణీకుల ప్రాణాలు గాలిలో అనంత లోకాలకు కలిసి పోతునే ఉన్నా.. ఈ ప్రమాదాల నివారణపై కోడుమూరు, కె.నాగలాపురం గ్రామాల పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. ఇలా .. ఇంకా ఎన్నాళ్లు రోడ్డు ప్రమాదాల బారిన ప్రాణాలను పొగొట్టుకోవాలి ..? ఇంకెందరూ.. బలికావాలంటూ... ప్రమాదాల బారిన ప్రాణాలు పొగొట్టుకున్న బాధిత కుటుంబాల వారి ఆర్థనాదాలను ఘోసించే గొంతుకులకు ఎవ్వరు సమాధానం ఇస్తారని బాధిత కుటుంబాలు ఘోసిస్తున్నాయి.

12 రోజుల్లో పెళ్లి .. ఆ లోపే మృత్యువు ఒడిలోకి...ః దేవనకొండ మండలం కోటకొండ గ్రామానికి చెందిన కురువ సురేష్ (21) అనే యువకుడు కె.నాగలాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని విశ్వభారతి ఆసుపత్రి సమీపాన జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. మృతుడి పెళ్లి ఈ నెల 22, 23వ తేదిన జరగాల్సి ఉంది. అయితే ఈ పెళ్లికు ముందు వారి కుటుంబ సాంప్రదాయంగా కె.నాగలాపురం గ్రామంలో వెలసిన శ్రీ సుంకులా పరమేశ్వరీ దేవి ఆలయంలో పూజలు చేయడానికి ఈ నెల 4వ తేదిన మృతుడు సురేష్ బందగణం అంతా వచ్చారు. సాయంత్రం వారి పూజా కార్యక్రమాలను ముగించుకొని తిరుగు ప్రయాణంలో బందువులంతా లారీలో వెళ్లగా ద్విచక్ర వాహనంలో మృతుడు సురేష్‌తో పాటు అమ్మమ్మను ఎక్కించుకొని తిరుగు ప్రయాణం చేసిన మరో నిమిషంలోనే ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టడంతో అక్కడికక్కడే...

• వివరాలు 2లో

## గ్రామాల అభివృద్దే.. కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి**

**కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్తః** గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. కల్లూరు మండలం తడకనపల్లె గ్రామంలో పలు అభివృద్ధి పనుల్లో ముఖ్య అతిథులుగా పాల్గొని నూతన గోకులం షెడ్డు ప్రారంభోత్స వం, సీసీ రోడ్లు మరియు తాగునీటి చెరువులకు నీటిని విడుదల చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎమ్మెల్యేతో పాటు ఉమ్మడి జిల్లా టిడిపి సీనియర్ నాయకులు నందికోట్కూరు నియోజక వర్గ ఇంచార్జీ గౌరు వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈకార్య క్రమంలో సర్పంచ్ సహరాబీ, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డి రామాంజనేయులు, ఎంపీడిఓ నాగశేషాచలరెడ్డి, మైనర్ ఇరిగేషన్ డిఈ నాగరాజు, పంచాయితీ రాజ్ డిఈ నాగిరెడ్డి, ఏఈ రవి మోహన్‌రెడ్డి, సచివాలయ ఉద్యోగులు, మండల నాయకులు పుసలూర్ ప్రభాకర్‌రెడ్డి, కాంట్రాక్టర్ సుల్తాన్ బాష, గ్రామ నాయకులు జుబేద, షఫి, జనసేన పార్టీ సలాం, ఐటిడిపి ఉశేన్, మహాబూబ్ బాష, వామ సముద్రం కోటి, మండల పరిధిలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## వార్త విలేకరి సెల్‌ఫోన్ లాక్కున్న.. ఎంఎల్‌ఏ అనుచరులు..!?

- వాస్తావాలు వ్రాయడంతో విలేకరులనే టార్గెట్ చేసిన అధికార పార్టీ ఎంఎల్‌ఏ అనుచరులు
- ఎంఎల్‌ఏ సాక్షిగా ఇంత ఘోరా అవమానం జరగడం ఇదే తొలిసారి..!
- ఎంఎల్‌ఏ కార్యక్రమానికి పిలిచి ఫోటోలు కవరేజ్ చేస్తున్న సమయంలో ఈ సంఘటన
- ప్రజలకు, ప్రజాప్రతినిధులకు వారదులుగా పనిచేసే పోర్త్‌ఎస్టేట్ రంగంపై రాజకీయ ప్రతాపం

**అధికార పార్టీ ఎంఎల్‌ఏ సాక్షిగా నంద్యాల జిల్లాలోని ఆ నియోజక వర్గంలో జరిగే ఆ కార్యక్రమంలో వార్త విలేకరి జాతీయ దినపత్రిక పాత్రికేయుడు సెల్‌పోన్ లాక్కొని ఎంఎల్‌ఏ అనుచరులు విలేకరిపై దురుసు మాటలతో దౌర్జన్యానికి పాల్పడ్డారు. ప్రతినిత్యం ప్రజా సమస్యలు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు వారదులుగా ఉంటున్న పోర్త్‌ఎస్టేట్ రంగంపై రాజకీయ ప్రతాపం చూపిస్తున్న ఆ నాయకుడు నేటికి ఉద్దేశపూర్వకంగా కక్ష్యసాదింపుతోనే వార్త విలేకరిని టార్గెట్ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారు.**

**ఆత్మకూరు,ఫిబ్రవరి05, ప్రభాతవార్త:** ఓ చెంచుల సమస్యను బహిరంగంగా అందరు ముందు మాట్లాడుతున్న విషయాన్ని పోటో ద్వారా కవరేజ్ చేసేందుకు వెళ్లిన వార్త విలేకరి సెల్‌పోన్ లాకోవడం పై తోటి మీడియా మిత్రులు అసహనం వ్యక్తం చేశారు. మళ్లీ ఆ నియోజకవర్గ ఎంఎల్ఏ కొన్ని సమస్యలు మీడియా చూసిచూడన్నట్లు వెళ్లాలని చెప్పడంతో ఆ విషయం కాస్తా సర్దుమనిగింది. వార్త విలేకరి సెల్‌పోన్ లాకోని అక్కడా ఉన్న పోలీసులకు అప్పగించడంతో మళ్లీ ఎంఎల్ఏ చొరవతో ఆ సెల్‌పోన్ ఇవ్వడంతో ఆ సమస్య అక్కడే సర్దుమనిగింది. నంద్యాల జిల్లాలోని ఆ నియోజకవర్గంలో అధికార పార్టీ ఎంఎల్ఏ వార్త విలేకరిని టార్గెట్ చేయడంతో దుమ్ముదూమారం లేసింది. జనవరి 14వతేదిన ఆ మండలంలో సంక్రాంతి పండుగ సందర్బంగా దేవాలయంలో రికార్డు డ్యాన్సులు వేసిన దృశ్యం ఇతర పత్రికలతో పాటు వ్రాసిన కథనాని మనుషులో పెట్టుకోని మాజీ సర్పంచ్ నానా దుర్భాషలు లాడుతూ బెదరింపులకు పాల్పదుతున్నట్లు వార్త పాత్రికేయుడు తెలియజేశారు. త్వరలోనే జర్నలిస్టు యూనియన్‌ల ఆద్వర్యంలో అధికార పార్టీ ఎంఎల్‌ఏపై పెద్ద ఎత్తున్న ఆందోళనలకు సిద్ధమవుతామని ఎంఎల్‌ఏ అనుచరులకు ఘాట్‌గా హెచ్చరించారు.

## ఆగని ఇసుక.. దందా..!

- రేయింబవళ్లు ట్రాక్టర్లు..రై రై..
- రోజుకు సుమారు 30 నుండి 40 ట్రాక్టర్ల ఇసుక తరలింపు
- ఉన్నతాధికారులు చెబితే స్పందిస్తారా..

**నందవరం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్తః** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం ఉచిత ఇసుక పాలసీని అమలులోకి తెచ్చింది. ఈపాలసీ ద్వారా అక్కడక్కడ కొన్ని రీచ్‌లను ఏర్పాటుచేసి ప్రజలకు అందుబాటులో ఇసుకు అందేవిధంగా చూసుకోవాలని అందుకు కొన్ని శాఖల అధికారులకు అప్పజెప్పింది. అయితే నాగలదిన్నె గ్రామం తుంగభద్ర నదిలో సుమారు రోజుకు 20 నుంచి 30 ట్రాక్టర్ల ఇసుక అక్రమ రవాణా దందా చేసు ్తన్నప్పటికి అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తిచూడడం లేకపోలేదు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా నాగలదినె ్న నుండి ఎమ్మిగనూరు కు వివిధ ప్రాంతాలకు రేయింబవళ్లు ట్రాక్టర్లు రై రై మంటూ ఇసుకను దందా చేస్తు అక్రమ సొమ్ము చేసు కుంటున్నారు. సామాన్య ప్రజలకు ఇసుక కావాలంటే మాత్రం పెద్దలు చెప్పిన సామెత లాగ అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా తుంగభద్ర నదిలో ఇసుక ఉన్న అందని ద్రాక్షగా తయారైందని ప్రజలు వాపోతున్నారు. కార్యాలయాల ముందే ఇసుక రవాణా జరుగుతుంటే తమ కేమి పట్టనట్టుగా ఏమి తెలియనట్టుగా తమ తమ బాధ్యత లను నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా ఈ ఇసుక రవాణాపై ఉన్నతాధికారులు క్రిందిస్థాయి అధికారులకు చెబితే మాత్రమే స్పందిస్తారన్న మాట వినబడుతుంది.

**తహశీల్దార్ కె శ్రీనివాసులు వివరణః** ఇసుక దందాపై స్థానిక మండల తహశీల్దార్ కె శ్రీనివాసులును వార్త ప్రతినిధి వివరణ కోరగా ఇప్పుడే అదోని సబ్ కలెక్టర్ దీనిపై చర్యలు తీసుకోమని తెలిపారు. తక్షణమే ఈ ఇసుక దందాను నిలిపివేస్తామని వారు చరవాణి ద్వారా తెలిపారు.

**ఎస్ఐ శ్రీనివాసులు వివరణః** ఇసుక దందా జరుగుతుందని స్థానిక ఎస్ఐ విశ్రీనివాసులుకు వార్తప్రతినిధి చరవాణి ద్వారా వివరణ కోరగా ఈ ఇసుక దందా నిర్వహించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మునుముందు ఇలాంటివి జరగకుండా చూసుకుంటామని తెలిపారు.

## నైపుణ్యంతో ఉపాధి పొందాలి : కలెక్టర్ రంజిత్ భాష

**: కెనరా బ్యాంక్ స్వయం ఉపాధి శిక్షణ భవనం ప్రారంభం**

**కర్నూలు, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త :** యువత నైపుణ్యాలను పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను పొందాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సూచించారు. బుధవారం బి.తాండ్రపాడులో కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ భవనాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువతకు విద్యతో పాటు వివిధ అంశాల్లో నైపుణ్యాలు ఎంతో అవసరం అన్నారు.. పట్టణ ప్రాంతాల్లోని యువతీ, యువకులతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతీ, యువకులకు అవకాశాలు తక్కువగా ఉంటాయన్నారు.. గ్రామీణ యువతలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి కెనరా బ్యాంకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా వివిధ అంశాల్లో నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు..చాలా మంచి సౌకర్యాలతో నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సంస్థ నిర్వహిస్తున్న కోర్సుల్లో చేరి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని ఉపాధి పొందాలని కలెక్టర్ సూచించారు ..గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో పదవ తరగతి, డిగ్రీ పూర్తిచేసిన 1845సం.ల యువతీ, యువకులకు పలు కోర్సుల్లో శిక్షణ కార్యక్రమాలు నడుస్తున్నాయన్నారు..పురుషులకు టూ వీలర్ మోటారు సైకిల్ సర్వీసింగ్/రిపేరు, సెల్ ఫోన్ సర్వీసింగ్, ఫోటోగ్రఫీ, వీడియో గ్రఫీ ఎలక్ట్రికల్ హెమ్ వైరింగ్ తదితర కోర్సుల్లో, మహిళలకు టైలరింగ్, డ్రెస్ డిజైనింగ్, బ్యూటీషియన్ తదితర కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు.. శిక్షణతో పాటు ఉచిత భోజన, వసతి సదుపాయాలను కల్పించడం జరుగుతోందన్నారు.. ఈ కోర్సుల్లో చేరి, ప్రస్తుతం ఉన్న సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ఎప్పటికప్పుడు తమ పరిజ్ఞానాన్ని అప్డేట్ చేసుకోవాలని




కలెక్టర్‌సూచించారు. అంతకుముందు భవనం ప్రారంభోత్స వానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ కు విద్యార్థినులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శిక్షణ సంస్థలోని వర్క్ షాప్స్, జెంట్స్ డార్మెటరీ, లేడీస్ డార్మెటరీ, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్స్ ను ప్రారంభించి, పరిశీలించారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థినులకు యూనిఫామ్, సర్టిఫికెట్లను జిల్లా కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో ట్రెయినీ కలెక్టర్ చల్ల కళ్యాణి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సుశాంత్ కుమార్, శిక్షణ సంస్థ డైరెక్టర్ పుష్ప కుమార్, ఎల్డిఎం రామచంద్ర రావు, డిఆర్డిఏ పిడి నాగశివలీల, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## మోసగాడు..!

- ఇద్దరి నుంచి నగదు చోరీ
- భయాందోళనలో ఖాతాదారులు






**ఎమ్మిగనూరు క్రైం,ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** "ఆన్‌లైన్, సాంకేతికతను ఆధారంగా చేసుకొని సైబర్ నేరగాళ్లు పెట్రేగిపోతున్నారు. అమాయ కులు, మహిళలు, టెక్నాలజీపై అవగాహన లేని వారిని , డబ్బు అత్యవసరం ఉన్న వారిని టార్గెట్‌గా చేసుకొని మోసాలకు పాల్పడుతున్నారు. ఇన్నాళ్లు సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఖాతాలు సృష్టించి డబ్బులు దండుకునే వారు. కానీ ఇప్పుడు అలా కాదు నయా ట్రెండ్ ఫాలో అవుతూ..డబ్బులు కాజేస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఖాతాలను సృష్టిస్తున్నారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వంటి సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఖాతాలను తెరిచి తెలిసిన వారందరికీ రిక్వెస్టులు పంపి డబ్బులు అడుగుతారు. అత్యవసరం అని అనడంతో తెలిసిన వాడే కదా అని స్నేహితులు, బంధు వులు, సహచరులు డబ్బులు చెప్పిన అకౌంట్‌లో జమ చేసి, ఆ తర్వాత అది ఫేక్ అకౌంట్ అని సదరు వ్యక్తి చెప్పినప్పుడు మోసపోయాం అని గ్రహిస్తున్నారు. ఇన్నాళ్లు ఇలాంటి పనులతో డబ్బులు కాజేసిన సైబర్ మోసగాళ్లను చూశాం..కాని ఎమ్మిగనూరులో తాజాగా కొత్త ఎత్తుగడలతో ముందుకు వచ్చారు. ఇద్దరు అమాయకులను మోసగాడి చేతిలో నగదు పోగొట్టుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది." పెద్దకడుబూరు మండలం జాలవాడి గ్రామానికి చెందిన సత్యన్న అనే రైతు ఉదయం నగదు డ్రా చేసుకొవడానికి ఏటిఎం సెంటర్‌కు వెళ్లగా అప్పటికే ఏటిఎంలో ఉన్న దొంగ రైతుకు నగదు డ్రా చేసి ఇస్తానని కారు తీసుకొని పలుమార్లు ప్రయత్నించి రావడం లేదని చాకచక్యంగా కార్డును మార్చి రైతు ఏటిఎం కార్డును కొట్టేసి మెల్లగా ఏటిఎం నుండి జారుకున్నాడు. దొంగ చ్చిన కార్డును మరోసారి ప్రయతి ్నంచిన రైతు డబ్బు రాకపోవడంతో బయటకు వచ్చాడు. అప్పటికే దొంగ మరోచోటుకు వెళ్లి రైతు ఏటిఎం కార్డు ద్వారా రూ.40 వేలు డ్రా చేసుకున్నాడు. రైతు సెల్ కు మెస్సేజ్ రావడంతో దిక్కుతోచని స్థితిలో బ్యాంకు అధికారులకు, పోలీసులకు సమాచారమిచ్చాడు రైతు. ఈ దృశ్యాలు కెమెరాలో రికార్డు అయ్యాయి. అదేరోజు మధ్యాహ్నం పెద్దకడుబూరు మండలం హెచ్.మురవణి గ్రామానికి చెందిన బెనకమ్మ అనే వృద్దురాలు రూ.50 వేలు నగదు డ్రా చేసుకొని కవర్‌లో పెట్టుకుంది. బ్యాంకు నుండి బయటకు వెళ్లే సరికి కవర్ అడుగు భాగం చిరిగినట్లు గుర్తించి తన డబ్బులు ఎక్కడ పడిపోయాయో అంటూ బ్యాంకు లో వెతకడంతో ఎక్కడా కనిపించకపోవడంతో బ్యాంకు అధికారులకు, పోలీసులకు సమాచారం ఇచ్చింది. వరుస చోరీలతో ఖాతాదారులు భయాందోళన చెందుతున్నారు. చోరీ సంఘటనలపై పోలీసులు సిసి కెమెరాల దృశ్యాల ఆధారంగా విచారిస్తున్నారు.

## చోరీకి పాల్పడిన.. నిందితుడు అరెస్టు..!

- 47 తులాల బంగారు,ఒకకెజి వెండి
- రూ.2.5 లక్షల నగదు కూడా స్వాధీనం
- సిఐ,ఎస్ఐను అభినందించిన డిఎస్పి
- నిందితుడు రిమాండ్‌కు తరలింపు



**మంత్రాలయం,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో గతకొద్ది రోజులక్రితం జరిగిన చోరీ కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు డిఎస్పి ఉపేంద్రబాబు బుధవారం విలేకరులకు తెలిపారు.బుధవారం ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. డిఎస్పి తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన మురారి శేషాద్రిశెట్టి అనేవ్యక్తి తన కుటుంబ సభ్యులతో కలిసి జనవరి 18వ తారీఖు నుండి 25వ తారీఖు వరకు మహారాష్ట్రకు విహారయాత్రకు వెళ్ళారు.25వ తారీఖున ఇంటికి వచ్చిన శేషాద్రిశెట్టి కుటుంబ సభ్యులు తమ ఇంటిలో చోరీ జరిగినట్లు గురి ్తంచారు.వెంటనే మాధవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.70 తులాల బంగారు,కెజివెండి,రూ.3.5 లక్షల నగదు చోరీ జరిగినట్లు ఫిర్యాదు చేశారు.కేసున సవాల్‌గా స్వీకరించిన మాధవరం పోలీసులు క్లూస్‌టీం,డాగ్‌స్క్వాడ్‌ను పిలిపించి నేర స్థలములలో వేలి మేద్రలు సేకరించారు.కేసును మంత్రాలయం సిఐ రామాంజులు, మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్‌లు ప్రతిష్టాత్మకంగా విచారణ చేశారు.రచ్చుమర్రి గ్రామస్తులే ఈచోరీకి పాల్పడినట్లు అనుమానం రావడంతో గ్రామంలో ఉన్న అనుమానితులను విచారించారు.ఈ విచారణలో గ్రామానికి చెందిన దొండు నాగేంద్ర అనే యువకుడు ఈ చోరీకి పాల్పడినట్లు తెలుసుకున్నారు.ఈ యువకుడిని మాధవరం సమీపంలో ఉన్న తుంగభద్ర నదిపై ఉన్న వంతెనవద్ద పట్టుకున్నట్లు వెల ్లడించారు.ఈ యువకుడి వద్దనుండి రూ.32.9 లక్షల విలువగల బంగారు ఆభరణాలు,రూ.లక్ష విలువగల కెజివెండి సామాగ్రి,రూ.2.5 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు.కేసు నమోదు చేసిన అతితక్కువ కాలంలోనే చోరీ కేసున చేధించిన సిఐ,ఎస్ఐలను డిఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వీరేష్ సిబ్బంది రఘు,ఎం.వీరేష్,వీరాంజి,గురుమూర్తి విఆర్ఓలు నరసప్ప, ఆనందు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలకు..నివారణలు లేవా..!?

(మొదటి పేజీ తరువాయి ) :

సురేష్ మృతి చెందాడు. ఈ ప్రమాదంలే మృతిని అమ్మమ్మకూడా దుర్మరణం చెందడంతో ఈ సంఘటనను చూసిన పలువురికి కంటతడిపి పెట్టించింది. 12 రోజులల్లో తన కుమారుడి పెళ్లి ఉందని ఆ లోపే ప్రమాదం ముంచుకొచ్చి ప్రాణాలు పొగొట్టుకున్నారని తల్లిదండ్రులు,బందువులు రోదనలు పలువురిని కదిలించాయి. **రోడ్డు ప్రమాదాలకు నివారణలు లేవా? :** తరుచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల వల్ల ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నా వాటిపై స్థానిక పోలీసులు అనుసరిస్తున్న వైఖరిపై ప్రమాద బాదిత కుటుంబాలు పెదవిరుస్తున్నారు. ఇలా ఇంకా ఎంత మంది చావాలి.. మరెంత మంది చస్తే నివారణ చర్యలు తీసుకుంటారని బాదిత కుటుంబాల ఆక్రోషాలు,బాదతప్త హృదయాలతో పోలీస్ వైఖరిపై తీవ్ర స్థాయిలో గోడు విలపిస్తున్నారు. ఇప్పటికైనా రోడ్డు ప్రమాదాలు జరుగుకుండా తక్షణమే యుద్ధ ప్రాతిపదికనగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. **రోడ్డు విస్తరణ చేసి ప్రమాదాలను నివారించండి:** ప్రస్తుత తరుణంలో ప్రధాన రహదారులల్లో వాహనాల రద్దీ రోజు రోజుకి పెరిగిపోతున్నాయి. దీంతో ఈ మార్గాలు వాహనాల రాక పోకలకు ఉన్న రహదారులు అనువైనదిగా లేదు. పెరుగుతున్న వాహనాల తాకిడికి తగ్గ రహదారులకు విస్తరణ పనులు లేక పోవడంతో ఈ మార్గాలు ప్రణాంతకంగా మారుతున్నాయి. వీటిపై ఇప్పటికే ప్రజా సంఘాలు,బాదిత కుటుంబాల సైతం కోడుమూరు రహదారికి తక్షణమే రోడ్డు విస్తరణ పనులు చేట్టాలని కోరుతున్నారు. కూటమి పాలకులు. **ఇకనైనా స్పందించండి:** రోడ్డు ప్రమాదాల బారిన తరుచూ ప్రాణాలు రెప్పపాటునా గాలిలో కలిసి పోతున్నాయి. ఇప్పటికే ఈ మార్గాన ప్రయాణాలు సాగి ంచిన 13 మంది అనంతలోకాలలో కలిసి పోయ్యారు. కోడుమూరు నుంచి కర్నూలు రహదారి మార్గంలో పెరగిన వాహన రాక పోకలకు అనుగుణంగా రహదారి లేక పోవడంతో ఈ మార్గాన ప్రమాదాలు రోజు రోజుకి పెరిగి పోతున్నాయి. వీటిపై కర్నూలు జిల్లాల్లోని కూటమి పాలకులు స్పందించి రోడ్డు విస్తరణ పనులు చేపట్టి ప్రమాదాలను నివారించాలని బాదిత కుటుంబాల ప్రజలు కోరతున్నారు.

## మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**



**కొత్తపల్లె, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** గ్రామాల్లో మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నందికోట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. ఆయన బుధవారం మండలంలోని శివపురం గూడెంలో వైద్య ఆరోగ్యకేంద్ర నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించేందుకు కృషిచేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల తహశీల్దార్ ఉమారాణి, ఎంపీడిఓ మేరీ, గ్రామ సర్పంచ్ చంద్ర శేఖర్‌యాదవ్, మాంధ్ర సురే ంద్రనాథ్‌రెడ్డి ఐటిడిపి అధికారులు, వైద్యులు విజయేంద్ర, టిడిపి మండల కనీ ్వనర్ నారపురెడ్డి, క్లస్టర్ ఇంచార్జీ లింగస్వామి గౌడ్, మాజీ మండల కన్వీనర్ జడ్డు వెంకటరెడ్డి, వై చంద్రశేఖర్‌రెడ్డి, అయాశాఖల ఉదో ్యగులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చు




**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని డిప్యూటి ట్రాన్స్‌పోర్టు కమిషనర్ శాంతి కుమారి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రహదారి భద్రత వారోత ్సవాల్లో భాగంగా బుధవారం ఆసుపత్రి నందు ఓల్డ్ లెక్చరర్ గ్యాలరీ వైద్యసిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రైవింగ్ నైపుణ్యం సరిగా లేకపోవడం, రోడ్డు భద్రత జాగ్రత్తలు పాటించకపోవడం, అవగాహన లేకపోవడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ ్వర్లు మాట్లాడుతూ ఆసుపత్రికి ఎన్నో ఆక్సిడెంట్‌ల కేసులు వస్తున్నాయని ఆ కేసులకు మేం మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. రోడ్డుపై డ్రైవింగ్ చేసేటప్పుడు రోడ్ సేఫ్టికి సంబంధించిన సీట్‌బెల్టు మరియు హెల్మెట్ తప్పకుండా పెట్టుకోవాలన్నారు. ఈకార్యక్రమానికి ఆసుపత్రి సిఎస్‌ఆర్‌ఎంఓ డా.వెంకటేశ్వర్‌రావు, డిఎంహెచ్‌ఓ శాంతికళ, కర్నూలు ఆర్డీఓ భరత్ చౌహన్, కర్నూలు ట్రాఫిక్ ఇంచార్జీ డిఎస్పీ మన్సురుద్దీన్, డా.ఎన్టీఆర్ వైద్యసేవ డిస్ట్రిక్ కో-ఆర్డినేటర్ డా.భాస్కర్‌రెడ్డి, డా.కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో ప్రవేఏశపెట్టన లేబర్ కోడ్లను రద్దు చేయాలి

**ఆస్పరి,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.నారాయణ, సహాయ కార్యదర్శి బాలకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం స్తానిక అంబేద్కర్ సర్కిల్‌లో లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని నిరసిన వ్యక్తం చేస్తు కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతులను దగ్దం చేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతు కార్మిక వర్గానికి ప్రస్తుతం ఉన్న కొద్దిపాటి హాక్కులను కుదించడమే లేబర్‌కోడ్‌ల ముఖ్య ఉద్దేశ్యమని, కార్మిక వర్గానికి వ్యతిరేకంగా ప్రభుత్వ విధానాలు అమమలు చేస్తే తిరుగుబాట్లు సమ్మెలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యాకాస మండల అధ్యక్షులు నరసింహ్ములు, రైతు సంఘం సీనియర్ నాయకులు మాణిక్యప్ప, రంగప్ప, రంగన్న, శ్రీకాంత్,రాము, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్ సురక్షితతపై విద్యార్థులకు అవగాహన



**పత్తికొండ,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:** ఏపి మోడల్ స్కూల్ వోకేషనల్ విదా ్యర్థులకు ఫైర్ సురక్షితతపై ఫైర్ డిపార్ట్‌మెంట్ అధికారులు ప్రాక్టికల్ ప్రదర్శన ఇచ్చారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదాలకు సంభంధించిన అప్రమత్తత ప్రాథమిక సహాయం వంటి అనేక విషయాలు వివరిస్తు ఫైర్ స్టేషన్ అధికారులు, ఎస్పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ విక్టర్ సామ్యూల్, వైస్ ప్రిన్సిపల్ రేష్మాకౌసర్, వృత్తి విద్యా అధ్యాపకులు శివప్రసాద్, హారీనాథ్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ ప్రతులు దహానం చేస్తున్న రైతు సంఘం




**నందికొట్కూరు,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:** కార్మికులకు,రైతులు,కౌలు రైతులకు,వ్యవసాయ కార్మికులు, బడుగు బలహీన వర్గాలకు ఏమాత్రం ఊరట నివ్వని కేంద్ర బడ్జెట్ ను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్తానిక మార్కెట్ యార్డ్ వద్ద నిరసన తెలిపి బడ్జెట్ ప్రతులను దహానం చేశారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతు కేంద్ర బడ్జెట్‌లో పేద వర్గాలకు ఎంతో కొంత ఊరట నిస్తుంది అనుకుంటే కొత్త సీలో పాత మందులుగా ఉందని వారు విమర్శించారు. ఎంతో కాలంగా రైతుల మద్దతు ధర చట్టం చేయాలని రైతులు పోరాటం చేస్తుంటేఊ తాను హామీ ఇచ్చిన వాగ్దానం చేసిన వాటిని కూడా అమలు చేయడంలేదన్నారు. ప్రధాన మంత్రి కిఆన్ యోజన పథకంలో వాస్తవ సాగుదారులైన కౌలు రైతులను గుర్తించకుండా వ్యావాయం చేయని వారికి ఇస్తూన్నారన్నారు ఈ కార్యక్రమంలో రైతు వ్యాకాస సిఐటియు నాయకులు గోపాలక్ష్మి,పి.పక్కీర్‌సాహెబ్, ఉస్మాన్‌బాష, కర్ణ, ఓబులేషు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి చొరవతో పడమటి పల్లెలకు మహర్ధశ

**- లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా దద్దణాలకు నీటి విడుదల**
**- రైతుల సంక్షేమం కోసమే లిఫ్ట్ ఇరిగేషన్ పడమటి పల్లెలకు నీటి విడుదల**
**- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు - టీడీపీ నాయకులు**



**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి5, ప్రభాతవార్త:** గత 2104 ఎన్నికల కంటే ముందు అప్పటి టీడీపీ ఇన్‌చార్జ్ బీసీ జనార్దన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గంలో పర్యటించి ప్రజల సమస ్యలను తెలుసుకున్నారు. ఇందులో భాగంగా పడమట పల్లెల రైతులు వారు పంటలను పండించుకోవడానికి కొన్ని గ్రామాల్లో నీటి కాలువలు లేకపోవడంతో వారు వర్షాల పైనే ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే జోలాపురం సమీపంలో గల దద్దణాల చెరువులో నీరు సమృద్ధిగా ఉంటే ఆ నీరు రైతన్నలు పంటలను సాగు చేసుకోవడానికి వీలుగా ఉంటుంది. అయితే అప్పటికే చాలా సంవత్సరాల నుంచి వర్షాలు సకాలంలో కురవక చెరువులో నీరు తక్కువగా ఉండేది. ఇదే విషయమై పడమటి పల్లెల రైతులు బీసీ జనార్దన్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన ఎమ్మెల్యే అయిన వెంటనే దద్దణాల ప్రాజెక్టులో నీటిని నింపి రైతన్నలకు, పాడిపంటలకు దాహార్తి తీరుస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారమే దద్దణాల ప్రాజెక్టుకు ఎస్సార్బీసీ కాలువ నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని తరలించారు. దీంతో రైతన్నలు వారి వారి పంటలకు నీటిని వినియోగించుకునేవారు. అయితే గడిచిన ఐదేళ్లల్లో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని దద్దణాలకు విడుదల చేయకపోవడంతో రైతన్నలు చాలా వరకు ఇబ్బందులకు గురయ్యారు. ఈ సందర్భంగా జోలాపురం టీడీపీ నాయకులు తలారి తిరుమలయ్య, పాతపాడు గాలి కుమారస్వామి, మూల చిన్నస్వామి, సంగు శ్రీనివాసరెడ్డి, బండి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో బనగానపల్లె నియోజకవర్గం తరుపున బీసీ జనార్దన్‌రెడ్డి దాదాపు 25వేలకు పైచిలుకు ఓట్లతో విజయం సాధించారు. అదే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కా ్యబినెట్‌లో రా ష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా పదవిని కూడా దక్కించుకున్నారు. సాధారణంగా అడగకుండానే అమ్మ అయినా అన్నం పెట్టదంటారు. అలాంటిది రైతన్నలు ఏమాత్రం దద్దణాల గురించి మంత్రి దృష్టికి తీసుకపోకపోయినప్పటికి ఆయనే దద్దణాలకు లిఫ్ట్ ఇరిగేషన్‌కు నీటిని యధావిధిగా విడుదల చేసి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. దీంతో పడమటి పల్లెల్లోని రైతులే కాకుండా గ్రామాల ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తూ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు. అదే విధంగా దద్దణాల చెరువు సమీపంలో కుక్కలగంటి చెరువులో కూడా నీరు సమృద్ధిగా లేకపోవడంతో చెరువు పరిసరాల్లో పంట పొలాల్లో భూగర్భ జలాలు తగ్గే అవకాశం ఉందని రైతులు అంటున్నారు. ముఖ్యంగా దద్దణాల ప్రాజెక్టు, కుక్కలగంటి చెరువులో నీరు సమృద్ధిగా ఉంటే భూగర్భ జలాలు పెరిగి రైతన్నల బోర్లకు నీరు వస్తుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా కుక్కలగంటి చెరువును కూడా మంత్రి నీటిని నింపాలని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు వారు తెలిపారు.

## 8న జిల్లా స్థాయి చదరంగం పోటీలు

**నంద్యాల టెక్కె, 05 ఫిబ్రవరి, ప్రభాతవార్త:** ఆంధ్ర చెస్ అసోసియేషన్ నిర్వహించే జిల్లా స్థాయి చదరంగం పోటీలు ఫిబ్రవరి 8వ తేది శనివారం నిర్వహిస్తున్నట్లు నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ జి.రవికృష్ణ, జి.రామసుబ్బారెడ్డిలు తెలిపారు. రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక కోసం నిర్వహించే ఈపోటీలు నంద్యాల పట్టణంలోని నెరవాటి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జరుగుతాయని తెలిపారు.జిల్లా స్థాయి ఓపెన్ కేటగిరిలో మహిళలకు, పురుషులకు వేర్వేరు విభాగాలలో పోటీలు ఉంటాయని ఈపోటీలు డాక్టర్.ఎస్.రాజశేఖర్‌రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈనెల 7వ తేది సాయంత్రం 6గంటల లోపు ఏపీ చెస్ వెబ్‌సైట్‌లో ఎంట్రీలు నమోదు చేసుకోవాలని ఇతర వివరాలకు 9010451585 నంబరులో సంప్రదించవచ్చని వారు తెలిపారు.



## నంద్యాల శనగ-776 పంట క్షేత్ర దినోత్సవం

**నంద్యాల టెక్కె, 05 ఫిబ్రవరి, ప్రభాతవార్త:** నంద్యాల మండలం పులిమద్ది గ్రామంలో బుధవారం నంద్యాల శనగ-776 పంట క్షేత్ర దినోత్సవం నిర్వహి ంచారు. నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ రామకృష్ణారావు, డాక్టర్ ఎస్.నీలిమ, డాక్టర్ శివరామకృష్ణలు పాల్గొని పలు సూచనలు చేశారు. గ్రామంలోని 15మంది రైతులు 15 ఎకరాల్లో సాగుచేసిన నంద్యాల శనగ-776 పంటను పరిశీలించి పంటకోత దశలో ఉన్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల శనగ-776 రకంలో మొక్కకు సుమారుగా 80 నుంచి 90 కాయలు వచ్చాయని అదే జేబీ-11 రకంలో కేవలం 30 నుండి 40కాయలు మాత్రమే ఉన్నట్లు రైతులకు వివరించారు. శనగ-776 రకం ఎండు తెగులును సమర్థవంతంగా తట్టుకుని ఎకరానికి వరాధారంలో సుమారుగా 7 నుండి 8క్వింటాళ్లు దిగుబడి సాధించవచ్చని తెలిపారు. అలాగే ఒకటి లేదా రెండు తడులులలో 10 నుండి 12 క్వింటాళ్లు దిగుబడి వస్తుందన్నారు. ఇప్పటికైనా రైతులు జేబీ-11 రకానికి ప్రత్యామ్నాయంగా నంద్యాల శనగ-776 రకాన్ని సాగు చేసుకోవాలని రైతులకు శాస్త్రవేత్తలు సూచించారు. అలాగే శనగ-776 రకం గురించి రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు వివరించాలని వ్యవసాయ సహాయ సంచాలకులు రాజశేఖర్, మండల వ్యవసాయ అధికారి ఇ.ప్రసాదరావును శాస్త్రవేత్తలు కోరారు. ఈకార్యక్రమంలో రైతుసేవా కేంద్రం వీఏఏ సురేష్, రైతులు పాల్గొన్నారు.

## మార్చి 8న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా రెండో అదనపు జడ్జి పి.జె.సుధ**
**- రాజీ మార్గమే రాజమార్గం... కౌన్సెలింగ్‌ల ద్వారా కేసులను పరిష్కరించుకోవాలి**



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి05, ప్రభాతవార్త;** మార్చి 8వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రెండో అదనపు జడ్జి పి.జె.సుధ అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక కోర్టులో పోలీసు అధికారులు, న్యాయమూర్తులతో జడ్జి సమావేశమై మాట్లాడారు. ఏయే పోలీస్‌స్టేషన్‌లలో ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి, ఎన్ని కేసులు రాజీ కానున్నాయో అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు జాతీయ లోక్‌అదాలత్ గురించి పోలీసు అధికారులు తెలియజేయాలన్నారు. రాజీ కాదగిన వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. రాజీ మార్గమే రాజమార్గమని, కౌన్సెలింగ్‌ల ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అర్చన, మొదటి శ్రేణి అదనపు న్యాయమూర్తి సాయిలీల సుభాష్, రెండవ శ్రేణి అదనపు న్యాయమూర్తి సాయి శ్రీవల్లి, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణా ధరఖాస్తుల గడువు పెంపు



**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** కర్నూలు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గౌడ కులాల వారికి మద్యం దుకాణాల ధరఖాస్తుల స్వీకరణకు ఫిబ్రవరి 5 చివరితేదిగా ఉన్న దాన్ని 8వ తేది వరకు పొడిగించమైంది. ప్రతి ధరఖాస్తు దారుడు తనకు సంబంధించిన ఉపకుల సర్టిఫికెట్ తీసుకువచ్చిన యేడల ప్రతి ఎక్సైజ్ స్టేషన్ అవరణలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ స క్రమంగా పూరించి తదుపరి ఎంట్రీ పాస్ ఇవ్వడం జరుగుతుంది. ప్రతి గౌడ కుల ధరఖాస్తుదారుడు ప్రభుత్వం గౌడ కులాలకు కేటాయించిన మద్యం షాపులకు వారి ఉప కులాల వారిగా ధరఖాస్తు సమర్పించుకోగలరని మద్యం దుకాణాల కొరకు విధిగా సంబంధిత డాక్యుమెంట్ తీసుకవచ్చి 8వ తేదిలోగ రిజిస్ట్రేషన్ కంప్లీట్ అయిపోయినటువంటి వారందరికి ఎంట్రీ పాసులుజారీచేయడం జరుగుతుందన్నారు.

## మా పాఠశాల మాకు కావాలని విద్యార్థుల ధర్నా



**ప్యాపిలి పిబ్రవరి5(ప్రభాతవార్త):** మా పాఠశాల మాకు కావాలని విద్యార్థులు తల్లితండ్రులతో కలిసి పాఠశాల ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. మండల పరిధిలోని వెంగళాంపల్లె గ్రామంలో ఎస్సీ కాలనీలో గల ప్రాథమిక పాఠశాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గ్రామంలో కెయి.నగర్, ఎస్సీకాలనీలో గత 28 సంవత్సరాలుగా ప్రాథమిక పాఠశాలను నిర్వహిస్తున్నారని, అయితే గ్రామంలోని మెయిన్ పాఠశాలలో ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలను విలీనం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నించడం దారుణమని ఖండించారు. ఎంతో మంది విద్యార్థులు ఉన్నతస్థానంలో నిలిపిన పాఠశాల విలీనాన్ని వ్యతిరేకిస్తామని తెలిపారు. ప్రశాంతంగా ఉన్న గ్రామంలో పాఠశాల విలీనం చేసి కక్ష్యలు పెంచవద్దని వేడుకున్నారు. మా పాఠశాల మాకే కావాలని విద్యార్థులు నినాదాలు చేశారు. పాఠశాల విలీనాన్ని మానుకోవాలని లేనిపక్షంలో అందోళనలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం ప్రధానోపాధ్యాయునికి వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నాగమద్దులు, శీలమ్మ, రాజమ్మ, రమాదేవి, దస్తగిరమ్మ, మలేశ్వరి, రాజేష్, ఓబులమ్మ, బాల మద్దిలేటి, తిరుపాల్, గోవిందు, మధు, కృష్ణ, నాగమద్దయ్య, దస్తగిరి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.
5పిపిఎల్1: పాఠశాల ముందు ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులు

## లక్ష డప్పులు వేల గొంతులు నినాదం



**అవుకు, ఫిబ్రవరి5, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ అమలు కోసం లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమాన్ని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఈనెల 7వ తేదిన హైదరాబాద్‌లో ఎల్బీ స్టేడియం నుండి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి మాదిగలు, ఇతర ఉపకులాలు వేలాదిగా తరలిరావాలని తప్పెట చిన్న రాముడు మాదిగ పిలుపునిచ్చారు. అదే విధంగా 30 సంవత్సరాలపాటు సుదీర్ఘంగా చేసిన మందకృష్ణ మాదిగ చేసిన పోరాటం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఉన్నతాధికారులు అంగీకరించకుండా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలయ్య మాదిగ, శివ మాదిగ, రాంమోహన్ మాదిగ, రాంపుల్లయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ కోలుకోలేక వ్యక్తి మృతి

**బనగానపల్లె, ఫిబ్రవరి5, ప్రభాతవార్త:** మండలంలోని నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో గల పలుకూరు గ్రామానికి చెందిన గౌర చిన్న ఆంజనేయులు(38) అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడని నందివర్గం ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ ్య తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు పలుకూరు ఆంజనేయులు మద్యానికి బానిసై మానుకోలేక మనస్థాపం చెంది గ్రామంలోని హైస్కూల్ పరిసరాల్లో మంగళవారం పురుగుల మందు తాగడాని ఇది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కొరకు కర్నూలు ఆసుపత్రి నందు చేర్పించగా అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక బుధవారం మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు మృతుడి భార ్య గౌర సుబ్బ లీలావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలియజేశారు. కాగా మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

## నేడు యాగంటి బ్రహ్మోత్సవాల పై సమీక్షా సమావేశం



**బనగానపల్లె, ఫిబ్రవరి5, ప్రభాతవార్త:** శివరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని యాగంటి శ్రీ ఉమామహేశ్వర్ల క్షేత్రంలో నిర్వహించే శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని సంబంధిత శాఖ అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో బి.చంద్రుడు తెలిపారు. స్థానిక ఎంపిడివో కార్యాలయం పరిధిలోని పొదుపు భవనం నందు బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఎంపిడివో అధ ్యక్షతన సమీక్ష నిర్వహించనున్నటు ్ల తెలిపారు. మండల తహసీల్దార్‌తోపాటు ఎంపిడివో, టంగుటూరు వైద్యాధికారి, ఎక్సైజ్ మరియు పోలీస్‌శాఖ, విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, తదితరశాఖల అధికారులు ఈ శివరాత్రి బ్రహోత్సవాల సమీక్షకు హాజరుకానున్నట్లు ఈవో తెలిపారు.

## వెలుగోడు శివారులో వ్యక్తి ఆత్మహత్య



**వెలుగోడు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** వెలుగోడు పట్టణ తెలుగుగంగ డిఎల్‌బి రెగు ్యలేటర్ సమీపంలో బుధవారం ఓవ్యక్తి మృతదేహం ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈమేరకు ఎస్ఐ విష్ణునారాయణ సిబ్బందిని పంపించి పరిశీలించగా అక్కడున్న పురుగుల మందు డబ్బా, మృతిచెందిన వ్యక్తి యొక్క అధార్‌కార్డు అధారంగా బాష్యం బాలయ్య గౌడ్ (68)గా నిర్ధారించడం జరిగింది. ఈయన మాదవరం గ్రామానికి చెందిన వ్యక్తి. రిటైర్డు రైల్వేడ్రైవర్‌గా గుర్తించడం జరిగింది. మృతదేహం పరిసరాల్లో దొరికిన పురుగుల మందు డబ్బా దొరికిన అధారంగా ఆత్మహత్యకు పాల్పడినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. అయినా ఇది ఆత్మహత్య, హత్యానా అనే విషయాలపై దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## నెంబర్ లేకుండా వాహనాలు నడిపితే సీజ్



**కొత్తపల్లె, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే సీజ్ చేస్తామని కొత్తపల్లె ఎస్ఐ ఎం కేశవ అన్నారు. ఆయన బుధవారం మండల పరిధిలోని దుద్యాల పె ట్రోల్ బంకు సమీపంలో వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈతనిఖీల్లో భాగంగా పత్రాలను పరిశీలించారు. సరైన పత్రాలు లేని 9 వాహనాలకు రూ.1215లు జరిమాన విధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు పాటించకుంటే చర్యలు తప్పవన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపరాదన్నారు. ప్రతివాహనదారుడు సరైన ధృవపత్రాలు కలిగి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నరసింహాస్వాములకు అన్నదానం



**చాగలమర్రి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** స్థానిక శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థానంలో నరసింహాస్వాములకు బుధవారం భిక్ష ఏర్పాటు చేశారు. ఈభిక్ష కుమ్మరి రామతీర్థం ఆధ ్వర ్యంలో వారి కుటుంబ సభ్యులు స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈసందర ్బంగా రామతీర్థం మాట్లాడుతూ శివస్వాములకు, నరసింహాస్వాములకు మధ్యాహ్నం భిక్ష ఏర్పాటు చేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బొడ్డు వేణుగోపాల్‌రెడ్డి, టిడిపి నంద్యాలజిల్లా బిసిసెల్ స్పోక్ పర్సన్ చల్లా నాగరాజుయాదవ్, లక్ష్మీనరసింహాస్వామి సేవా సంఘం అధ్యక్షులు గుత్తి నరసింహాలు, సభ్యులు రోహిత్, రమణ, ఈశ్వర్‌రెడ్డి, రాము, వినోద్, నరేంద్ర, ఓబులేసు, శివస్వాములు, నరసింహాస్వాములు పాల్గొన్నారు.

# నవజీవన్ చెవిటి, మూగ పిల్లల పాఠశాలకు సంపూర్ణ సహకారం అందిస్తాం

**-టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**

**నంద్యాల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త ప్రతినిధి:** నవజీవన్ చెవిటి, మూగ పిల్లల పాఠశాలకు సంపూర్ణ సహకారం అందిస్తామని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. బుధవారం అయ్యల్లూరు మెట్ట వద్ద గల నవజీన్ చెవిటి, మూగ పిల్లల పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ కిట్‌లను తన చేతులమీదుగా అందజేశారు. ఈసందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి ఇచ్చిన పిలుపుమేరకు నంద్యాల ప్రజలు పూల దండలు, బొకేలు, శాలువాలు అందించి బదులుగా... బానసంచా కాకుండా పేద పిల్లలకు అవసరమయ్యే పుస్తకాలు, పలకలు, స్కూల్ సామాగ్రి ఇవ్వగలరని తెలియజేస్తే స్కూల్ సామాగ్రిని బుధవారం నవజీవన్ పాఠశాల పిల్లలకు అందజేయడం సంతోషకరమైన విషయమన్నారు. పాఠశాల సిబ్బంది మహబూబ్ బాష మాట్లాడుతూ పేద మూగ చెవిటి పిల్లల చదువుకోసంస హాయర్థంగా ఎన్ఎండిఫిరోజ్‌చేతులమీదుగా స్కూల్‌సామాగ్రి అందుకోవడం జరిగిందన్నారు. అందుకు సహకరించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్‌కు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వినయ్ కుమార్, టిడిపి పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



## మీర్జాపురం రహదారిలో ఇరువైపులా కంపచెట్ల తొలగింపు



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి5, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని మీర్జాపురం గ్రామానికి వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరిగి వాహనదారులుకు ఇబ్బందికరంగా ఉండేది. అలాగే ప్రమాదాలు జరిగే విధంగా కంపచెట్లు పెరిగిపోయాయి. ప్రభుత్వం ఇటీవల ప్రధాన రహదారుల్లో గుంతలు పూడ్చడం, కంపచెట్లను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించడంతో పనులు చురుగ్గా కొనసాగిస్తున్నట్లు మండల ఆర్అండ్‌బీ ఏఈ శ్రీకాంత్‌రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## గుండెపోటు సమస్యలను తగ్గించే మయో కార్డియల్ ఇంజక్షన్

**-స్టేమి గుండెకు భరోసా**
**-డా. సుజాత**



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** గుండె కండరములకు రక్త సరఫరా తగ్గడం వలన కలిగే సమస్యలను ఎలాక్సిమ్ ఇంజక్షన్ ద్వారా నివారించవచ్చని మెడికల్ సూపరింటెండెంట్ డా.సుజాత తెలిపారు. బుధవారం ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా స్టేమి యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 20వ శతాబ్దంలో సర్వ సాధారణంగా వుండే సమస్య చావులకు కారణమయ్యే సమస్యల్లో మొదటిదిగా భావించవచ్చన్నారు. ఈసమస్యలను అరికట్టెందుకు రాష్ట్ర ప్రభుత్వం మొదలు పెట్టిన కార్యక్రమం పేరే స్టేమి యాప్ అన్నారు. ఈస్టేమి యాప్‌పై సి హెచ్ సి, పి హెచ్ సి ఏరియా హాస్పిటల్స్‌లో కూడ డాక్టర్లు ఫోన్ ద్వారా సూచనలు అందించారు. అలాగే అవసరమైన చోట ఎలాక్సిమ్ రూ.45 వేలు విలువగల ఇంజక్షన్ ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఈపాటికే ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో స్టేమి నోడల్ అధికారి డా.శబరిష్ నేతృత్వంలో సుమారు 15 మందికి ఇంజక్షన్ వేసి వారి సమస్యలను తగ్గించి వారి ప్రాణాలను కాపాడామని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడి)గా వై మల్లేశ్వరమ్మ



**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 5,** ప్రభాతవార్త: కర్నూలు ప్రభుత్వ సర్వజనవైద్యశా నందు అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడి)గా వై మల్లేశ్వరమ్మ నూతనంగా బాధ్యతలు తీసుకున్నారు. ఈసందర్భంగా ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ శాఖ అధ్యక్షుడు బాలునాయక్ అసిస్టెంట్ డైరెక్టర్‌ను మర్యా దపూర్వకంగా కలువడం జరిగింది. ఈసందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ శ్రీశైలానికి చెందిన మల్లేశ్వరమ్మ 1984లో కర్నూలు జిల్లా జిజిహెచ్‌లో టైపిస్టుగా తొలిసారిగా ఉద్యోగంలో చేరారు. మళ్లీ ఇప్పుడు అదే ఆసుపత్రిలో ఏడిగా పదోన్నతి పొందిరావడం మాకు చాలసంతోషకరం అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అ బ్రహం, శాఖ ట్రెజరర్ సురేష్, శశిరెడ్డి, సుందర్‌రాజు, నరసింహులు, ఉరుకుందయ్య, మల్లిఖార్జున పరుశురాముడు, చిన్నయ్య దాస్ మాలిక్, రాజు, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## జ్వాలా చవకబారు స్టేట్‌మెంట్స్ మానుకో



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వంలో బ్రహ్మణులకు అన్యాయం జరిగిపోతుందని దాని పోరాటం చేస్తానని ఒక బ్రహ్మణ నాయకుడిగా మాజీ దేవాదాయశాఖ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్ చెప్పడం ఉట్టికెక్కలేనమ్మ స్వర్గానికి ఎక్కుతాను అన్నట్లు ఉందని తెలుగుదేశం పార్టీ బ్రహ్మణ నాయకులు ఎన్ వెంకటరామరాజు తెలిపారు. గత ప్రభుత్వంలో దేవాదాయశాఖ సలహాదారుగా ఉంటూ అర్చకులపై బ్రహ్మణులపై జరిగిన దాడులకు స్పందించకుండా ఇప్పుడు తానేదో పీకుతానని తన నాయకుడి దగ్గర ప్రగల్బాలు పలకడం విచిత్రంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో బ్రహ్మణ కార్పొరేషన్‌ను కోల్డ్ స్టోరేజిలో పెట్టిన విషయం సామాజికవర్గం అంతా గమనిస్తుందన్నారు. తమ నాయకుని మెప్పుకోసం బ్రహ్మణులకు నుదుటన ఉండాల్సినటువంటి బొట్టును కూడ తీసి ఆయన మెప్పుకోసం చూడటం అనేది చాల దారుణమని అది హిందూ విశ్వాసాన్ని దెబ్బతీయటమే అన్నారు. తప్పుడు మాటలు, తప్పుడు స్టేట్‌మెంట్‌లు మానుకోవాలని బ్రహ్మణ సాధికార కమిటీ రాష్ట్ర నాయకులు ఎన్ వెంకటరామరాజు హెచ్చరించారు.

## రైతులు ఫార్మర్ యూనిక్ ఐడి కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



**దేవనకొండ,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:** మండలంలోని రైతులు ఫార్మర్ యూనిక్ ఐడి కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయ అధికారి సురేష్‌బాబు సూచించారు. బుధవారం పల్లెదొడ్డి రైతు సేవా కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని దాదాపు 23వేల మంది రైతులు ఫార్మర్ యూనిక్ ఐడి కోసం ఫార్మర్ రిజిస్ట్రీ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందని కావున రైతు సోదరులు మీమీ గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలలో ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌పుస్తకం,బ్యాంక్ అకౌంట్ పుస్తకం,మొబైల్ నెంబర్ జిరాక్స్‌లను తీసుకుని వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియజేశారు. ఫార్మర్ యూనిక్ ఐడి చేయించుకోకపోతే ప్రభుత్వ పథకాలు,ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలు ఏవీ కూడా రైతులకు లబ్దిచేకూరవని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఈఓ అబ్దుల్‌సలాం,విఏఏ మానస పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి

**దేవనకొండ,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్,ఏఐటియుసి జిల్లా నాయకులు ఎం నరసరావులు డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక సంఘాలు పిలుపు మేరకు ఏఐటియుసి,సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో నిరసన తెలియజేసి కేంద్ర బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్‌లోను బయట ఎటువంటి చర్చ జరుగకుండ 2019వేతనాలు కోడ్‌ను 2020లో పారిశ్రామిక సంబంధాల కోడ్‌ను సామాజిక భద్రత,వృత్తి భద్రత ఆహారం మరియు పని పరిస్థితుల కోడ్‌లను ఆమోదించిందన్నారు. కార్మికులకు పిఎఫ్,ఈఎస్ఐ బోనస్ కనీస వేతనాలు లాంటి ప్రాథమిక చట్టాలు అమలు అధోగతి పట్టిందన్నారు. కావున తక్షణమే 4లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి అశోక్,వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు యూసుఫ్ భాష, ఏఐటియుసి, సిఐటియు కార్మిక సంఘాల నేతలు బడేసాహెబ్, రాఘవేంద్ర, లక్ష్మణస్వామి, మాభాష, కృష్ణ,రామాంజి పాల్గొన్నారు.



## ఘనంగా మారెమ్మ దేవర ఉత్సవాలు



**సూగూరు(మంత్రాలయం),ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:** మండల పరిధిలోని సూగూరు గ్రామంలో మారెమ్మ దేవర ఉత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఉదయం నుండే మారెమ్మ, దేవమ్మల దేవాలయాల దర్శనాలకు భక్తులు పోటెత్తారు. గ్రామానికి చెందిన అనేకమంది భక్తులు అమ్మవార్లకు ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.అమ్మవార్ల ఆలయాలను వివిధ రకాల విద్యుత్ దీపాలతో అలంకరించారు.కుంభాలు,కళశాలతో ఊరేగింపుగా వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు.గ్రామ సర్పంచ్ భర్త లక్ష్మయ్య ఆధ్వర్యంలో కుంభాభిషేకాలతో ప్రత్యేక పూజలు చేశారు.మహా మంగళ హారతులు ఇచ్చి ఆలయ అర్చకులు భక్తులను ఆశీర్వదించారు.

## జిల్లానాయకులు నాగేశ్వరరావుతో మండల నాయకులు రాజు,మాధవస్వామి

**కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి-సిఐటియు**



**వెల్దుర్తి,ఫిబ్రవరి5,ప్రభాతవార్త:** కార్మికులకు వ్యతిరే కంగా ప్రవేశపెట్టిన చట్టాలను కేంద్రప్రభుత్వం రద్దు చేయాలని సిఐటియు జిల్లానాయకులు నాగేశ్వ రరావుతో మండల నాయకులు రాజు, ఏఐటియుసి మండల కార్యదర్శి మాధవస్వామి డిమాండ్ చేశారు.కేంద్రకార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం కార్మికసంఘాలతో కలిసి తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం ముందు పోరాడి సాధించుకున్న 29 కార్మికచట్టాలను కేంద్రప్రభుత్వం రద్దు చేసింది.కోవిడ్ కాలంలో దుర్మార్గంగా పార్లమెంట్లోను,బయట ఎటువంటి చర్చ జరుగకుండా 2019లో వేతనాల కోడ్‌ను,2020లో పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజికభద్రతకోడ్, వృత్తిభద్రత, ఆరోగ్యం తదితర కోడ్‌లను ఆమోదించింది.త్వరలోనే మోడి ప్రభుత్వంలో అమలు చేసేందుకు సిద్దంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాముడు,మారి నరేష్,తలారి అయ్యస్వామి, ఉస్మాన్‌బాష,మోటర్ హమాలీ వర్కర్స్ యూనియన్ సభ్యులు,ఏఐటియుసి మండల అధ్యక్షులు మాధవస్వామి,జిల్లా,మండల నాయకులు మద్దయ్య, నాగమద్దయ్య, చిన్నరామాంజనేయులు, ఏసయ్య,నాగరాజు, మగ్బుల్‌బాష, బాలరాజు, మధురాజు,బి.క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో పారువేట ఉత్సవమూర్తి శ్రీలక్ష్మీనరసింహస్వామికి విశేష పూజలు



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డలో డా.వెంకటసుబ్బారెడ్డి ఉత్సవ తెలుపుమీదకు బుధవారం అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి పారువేట పల్లకి రావడంతో డా.నరసింహారెడ్డి, డా.శివమ్మ దంపతులు వారి కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు తెలుపు ఉభయదారులను ఘనంగా సత్కరించి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. తదుపరి పారువేట ఉత్సవాల సందర్భంగా డాక్టర్ కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో డా.నరసింహారెడ్డి, డా. శివనాగేశ్వరమ్మ, డాక్టర్ యశ్వంత్‌రెడ్డి, డా.హనీషా, డాక్టర్ లక్ష్మీరెడ్డి, డాక్టర్ చంద్రిక, మోహన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 26వ సారి స్వచ్ఛందంగా రక్తదానం చేసిన హుసేన్‌బాషా

**- హుసేన్‌బాషాను అభినందించిన ప్రజలు**



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి05, ప్రభాతవార్త;** రాఘవ లారెన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధణాపురం గ్రామానికి చెందిన హుసేన్‌బాషా 26వ సారి స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా రాఘవ లారెన్స్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఎస్.నాగరాజు, ఫౌండేషన్ మెంబర్స్ సయ్యద్ ఇబ్రహీం, ఎం.వీరేష్ మాట్లాడుతూ ప్రాణపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసేందుకు రాఘవ లారెన్స్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. ఎందరో గర్భిణీలకు రక్తదానం చేసి ప్రాణాలను నిలబెట్టడం జరిగిందన్నారు. రాఘవ లారెన్స్ ఫౌండేషన్ తరపున 26వ సారి హుసేన్‌బాషా, 23వ సారి నవీన్‌లు రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నారని చెప్పారు. వారిని ప్రజలు అభినందించారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

**- సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకుల డిమాండ్**




**ఆదోనిలీగల్, ఫిబ్రవరి05, ప్రభాతవార్త;** కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు పి.ఎస్.రాధాకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజయ్‌బాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సీఐటీయూ, ఏఐటీయూసీ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ గ్రౌండ్ నుంచి భీమా సర్కిల్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు గతంలో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి, లేబర్ కోడ్‌లను అమలు చేసి, దానికోసం 2019లో వేతనాల కోడ్, 2020లో పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్, వృత్తి భద్రత ఆరోగ్యం, నేచర్ ఆఫ్ వర్క్ కోడ్‌ను తీసుకొచ్చిందన్నారు. కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. కార్మికుల హక్కుల్ని కాల రాసే విధంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం లేబర్ కోడ్‌లను అమలు చేయాలని, కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేయడం కోసం ఈ లేబర్ కోడ్‌లను అమలు చేసేందుకు పూనుకుందన్నారు. వెంటనే వాటిని రద్దు చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వీరన్న, ఏఐటీయూసీ అధ్యక్షులు, కార్యదర్శులు భీమేష్, వెంకన్న, సీఐటీయూ అధ్యక్ష కార్యదర్శులు తిప్పన్న, పి.ఎస్.గోపాల్, ఏఐటీయూసీ నాయకులు షేక్షావలి, రాజు, సీఐటీయూ నాయకులు లక్ష్మన్న, అజంఖాన్, చాంద్‌బాషా, నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజి, సిసి రోడ్లు,తాగునీరు పైప్ లైన్ ఏర్పాటు చేయాలి



**ఎమ్మిగనూరు ,ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలోని రాఘవేంద్ర కాలనీలో డ్రైనేజ్, సిసి రోడ్లు, తాగునీరు పైప్ లైన్ వంటి మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఏపి మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి ఈరమ్మ డిమాండ్ చేశారు. బుధవారం రాఘవేంద్ర కాలనీలో డ్రైనేజ్ లేక మురుగు నీరు ఇళ్ల మధ్యలో చేరి దోమలు వ్యాప్తి చెంది, కాలనీ ప్రజలు అనారోగ్యాలకు గురువుతున్నారని, ఈ విషయంపై అనేకమార్లు మునిసిపల్ అధికారులకు, వార్డు కౌన్సిలర్లకు తెలిపినా ఏమాత్రం పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈకాలనీలో ఉన్న ఇళ్లకు మాత్రం పన్నులు వసూలు చేస్తున్నారే తప్ప మౌళిక వసతులు కల్పించడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. తక్షణమే రాఘవేంద్ర కాలనీలో మౌళిక సదుపాయాలు కల్పించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున మునిసిపల్ కార్యాలయం ముందు ధర్నా చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## బీసీ రెసిడెన్సియల్ హాస్టల్ ఏర్పాటు చేయాలి.. పిడిఎస్‌యు




**ఎమ్మిగనూరు క్రైం ,ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరులో బీసీ రెసిడెన్సియల్ హాస్టల్ ఏర్పాటు చేయాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మహేంద్రబాబు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని స్థానిక న్యూ డెమోక్రసి కార్యాలయంలో పట్టణ స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు చుట్టూ మూడు నియోజకవర్గ కేంద్రాలు ఉన్నాయి. కానీ బీసీ రెసిడెన్సియల్ హాస్టల్ లేకపోవడంతో విద్యార్థులు చదువుకొవడానికి దూర ప్రాంతాలకు వెళ్లి విద్యను అభ్యసించే పరిస్థితి కనుబడుతుందన్నారు. అదేవిధంగా ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గ కేంద్రాలు నిత్యం కరువు కాటకాలతో అల్లాడుతూ ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లడమే కాకుండా విద్యార్థులను కూడ వలసలకు తీసుకెళ్లి వారి చదువులను మధ్యలో నిలిపివేస్తున్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు తక్షణమే స్పందించి ఎమ్మిగనూరులో బీసీ రెసిడెన్సియల్ హాస్టల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ నాయుడు, నాయకులు భరత్, నరసింహ, సమీర్, రవి, బాషా, అనిల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ ను మర్యాదపూర్వం కలిసిన బిజెపి నాయకులు



**హోళగుంద ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** హోళ గుంద తాసిల్దార్ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీకి నాయకులు కొత్తగా బాధ్యతలు తీసుకున్న తాసిల్దార్ నిజాముద్దీన్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తానని వారు తెలిపారు దళారులను తాసిల్దార్ కార్యాలయం ఉండి దూరంగా ఉంచాలని బిజెపి నాయకులు సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు తి.ని.వి. ప్రసాద్ బిజెపి సీనియర్ నాయకులు చిదానంద మండల జనరల్ సెక్రటరీ మహేష్ , ఉలిగన్న మండల వైస్ ప్రెసిడెంట్ బెనకప్ప పాల్గొనడం జరిగింది.

## కార్మిక చట్టాలను చేస్తే రద్దు చేస్తే సహించేది లేదు

**: వామపక్షాల డిమాండ్**



**హోళగుంద ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లకు కుదించి అమలు చేయబోతున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పిలుపులో భాగంగా వామపక్షాల కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సీపీఎం సిపిఐ కాంగ్రెస్ మండల కార్యదర్శి లు వెంకటేష్ మరెప్ప అమనుల్లా మాట్లాడుతు వివిధ కార్మిక వర్గాలు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, పార్లమెంట్ లో ఆమోదించుకొని ఎప్పుడైనా అమలు చేస్తామని సాంకేతాలు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి చెబుతామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు.సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు సమిహుల్లా బాషా పరుశురామ్.హమాలి సలీమ్ కురువ ఈరన్న పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా కబడ్డి విజేత ఆత్మకూరు ప్రభుత్వ బాలుర పాఠశాల

**సొంత నిధులతో క్రీడా మైదానం ఏర్పాటు చేసిన ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి**
**- రేడియం నూర్**



**ఆత్మకూరు,ఫిబ్రవరి05,ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లా స్థాయిలో శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో కబడ్డి పోటీలు నిర్వహించడం జరిగిందని రేడియం నూర్, ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నాలు అన్నారు. బుదవారం పట్టణంలోని ప్రభుత్వ క్రీడా మైదానంలో ఉమ్మడి జిల్లా కబడ్డి పోటీలు నిర్వహించడం జరిగింది. మొదటి బహుమతి రూ.10వేలు ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా, రైల్వే నిమ్మి కృష్ణయాదవ్‌లు సంయుక్తంగా అందజేశారు. రెండోవ బహుమతి రూ.5వేలు ట్రోఫి దాత శాంతి పోటో స్టూడియో, మూడోవ బహుమతి రూ.3వేలు ట్రోపి తైక్వాండో గౌరవ అధ్యక్షుడు నాయబ్ సయ్యద్ అసదుల్లా అందజేశారు. క్రీడాకారులకు ఆహ్లాదకరంగా స్టేడియంలో క్రీడా మైదానాన్ని సొంత నిదులతో తయారు చేయడంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయో వేసవి సెలవులో ఎంఎల్ఏ సహకారంతో వాలీబాల్, కబడ్డి, ఖోఖో, బాల్ బ్యాట్మింటన్, షటిల్, బాక్సింగ్, తైక్వాండో టోర్నమెంట్‌లు నిర్వహిస్తామన్నారు. 12 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల క్రీడాకారులకు ఉచితంగా క్రీడలో శిక్షణ ఇస్తున్నామని ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్‌కార్డుతో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కబడ్డి శిక్షకులు వెంకటేశ్వరగౌడ్, అక్బర్, వినోద్, నరసింహ, ఆసిఫ్‌బేగ్, 5వ వార్డు అధ్యక్షులు ఖాజా, ప్రభుత్వ క్రీడా శిక్షకులు దేవానంద్ పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

## - హెల్త్ సెంటర్‌కు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



**పాములపాడు (రూరల్), ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**
గ్రామాల అభివృద్ధి టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యమని నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. బుధవారం మండలం లోని వేంపెంట గ్రామంలో నూతనంగా నిర్మించే హెల్త్ సెంటర్ భూమి పూజకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయి భూమి పూజ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని గ్రామాల అభివృద్ధి టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. టిడిపి ప్రభుత వ్ంలో విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మిచండం జరుగుతుందన్నారు. అన్నివిధాల గ్రామాల అబివృద్ధికి ఈప్రభుత్వం సహకారం అందిస్తుం దని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ సుభ్రదమ్మ, ఆత్మకూరు సిఐ సురేష్‌కుమాం ్‌రెడ్డి, ఎస్ఐ సురేష్‌బాబు, సర్పంచ్ మాణిక్య మ్మ, ఎంపీటిసి నాగలక్ష్మమ్మ, టిడిపి నియోజక వర్గ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, మండల టిడిపి నాయకులు హరినాదరెడ్డి, బండ్లమూరి వెంకటేశ్వరావు, రవీంద్రనాథ్‌రెడ్డి, గోవింద్, లక్ష్మీకాంత్‌రెడ్డి, మాజీ సర్ప ంచ్ రామసుబ్బమ్మ, చంద్రశేఖర్, భాస్కర్, దానమయ్య, సామేలు, లింగేష్ గౌడ్, వివిధ గ్రామాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

**భూమి పూజ కార్యక్రమానికి హాజరుకాని అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం:** భూమిపూజ కార్యక్రమానికి కొన్నిశాఖల మండలస్థాయి అధికారులు హాజరుకాకపోవడంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తపరిచారు. తక్షణమే వారికి మెమోలు జారీచేయాలని అదేశించారు.

గిరిజన సమస్యలను పరిష్కరించండి ఎమ్మెల్యేకు వినతి: వేంపెంట చెంచుగూడెంలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించా లని ఎమ్మెల్యే గిత్తా జయసూర్యకు గిరిజనులు వినతిపత్రాన్ని అందజేశారు. శిథిలావస్థకు చెందిన గృహాల్లో జీవనం గడుపుతున్నామని వర్షాకాలం వస్తే గృహాల్లో నివసించేందుకు వీలుకాదని పట్టాలు గొడపై వేసుకొని జీవనం సాగించే పరిస్థితి ఉందని నూతనంగా గృహాలునిరి ్మంచాలని, అదేవిధంగా మాకు ఎలాంటి జీవనాధారం లేదని 365 రోజులు జాతీయ గ్రామీణ ఉపాధి పనులు కల్పించాలని వారు ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమె ్మల్యే ప్రభుత్వం, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషిచేస్తానన్నారు.

# బండిఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌ను..
# ఆకస్మికంగా తనిఖీచేసిన జిల్లా ఎస్పీ



**బండిఆత్మకూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**
బండిఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌ను బుధవారం నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్‌సింగ్ రాణా అకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా స్టేషన్‌లోని పలు రికార్డులను క్షుణ్ణంగా తనిఖీచేశారు. స్టేషన్‌లోని ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసుల డైరీ, చాల కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు, సీసీ కెమెరాల పనితీరు వివిధ ఫైల్ రికార్డులు పరిశీలించారు. ఈసంద ర ్బంగా ఎస్పీ మాట్లాడుతూ స్టేషన్‌పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని, స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. బాధితులకు భరోసా కల్పించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు విజుబుల్ పోలిసింగ్ నిర్వహించి నేరాలు కట్టడిచేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు భద్రత నియమాల ఉల్లఘనపై చర్యలు తీసుకోవాలని డ్రంక్ అండ్ డ్రైవ్, రోడ్డు భద్ర నియమాలపై పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కల్పించాలన్నారు. సైబర్ నేరాలు, లోన్‌యాప్‌ల మోసాలు అన్‌లైన్ ట్రేడింగ్, మహిళలపై జరిగే నేరాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఫోక్స్ నేరాలపై స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మండలంలో 100 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అయా సిబ్బందికి అదేశాలు ఇచ్చారు. మండలంలో ఇప్పటి వరకు 10 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో సిఐ శ్రీనివాసరెడ్డి, ఎస్ఐ జగన్‌మోహన్, ఏఎస్ఐ అక్బర్, పోలీస్ సిబ్బంది పాల్గొనా ్నరు.

# ధన్వంతరి వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఎంఎల్‌ఏ



**మంత్రాలయం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రం, అయిజ మండలం, ఉత్తనూరు గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ ధర్వంతరి వెంకటేశ్వరస్వామిని మంత్రాలయం ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి బుధవారం దర్శించుకున్నారు. వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత ్సవాల్లో భాగంగా నిర్వహించిన రైతు సంబరాలకు ముఖ్య అథితిగా హాజరయ్యారు. ఎం ఎల్‌ఏకు ఆలయ అర్చకులు, అధికారులు సాదరంగా స్వాగతం పలిఆకరు. అనంతరం మైదానంలో నిర్వహించిన వివిధ రకాల పోటీలను తిలకించారు. ఈ సందర్భంగా ఆలయానికి ఎంఎల్‌ఏ రూ.50 వేలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి, గౌరు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీని కలిసిన..
# నగరపాలక కమిషనర్



**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**
జిల్లా నూతన ఎస్పీ విక్రాంత్ పాటిల్‌ను నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్ రవీంద్రబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీకి కమిషనర్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# రివార్డులు బాధ్యతను పెంచుతాయి

## - ఎమ్మిగనూరు డిఎస్‌పి ఉపేంద్రబాబు



**మంత్రాలయం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**
ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం తరుపున ఇచ్చే రివార్డులు తమ విధినిర్వహణలో బాధ్యతను పెంచుతాయని ఎమ్మిగనూరు డిఎస్‌పి ఉపేంద్రబాబు అన్నారు. బుధవారం మండల పరిధిలోని మాధవరం పోలిస్ స్టేషన్ సిబ్బందికి అతితక్కువ కాలంలోనే చోరీ కేసును చేధించిన కారణంగా పోలిస్ సిబ్బందికి ప్రత్యేక నగదు రివార్డును అందజేశారు. ఎస్ఐ విజయ్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ వీరేష్ తదితర పోలిస్ సిబ్బంది అందరికి ఈ రివార్డులు అందించి ప్రతే ్యకంగా అభినందించారు. భవిష్యత్‌లో విధినిర్వహణలో చక్కగా విధులు నిర్వహించిడిపార్ట్‌మెంట్‌కు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో సిఐ రామాంజులు పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రెండువేల లీటర్ల సారా ఊట ద్వంసం

**ప్యాపిలి పిబ్రవరి5ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కలుచట్ల గ్రామ సమీపంలోని అటవి ప్రాంతంలో బుధవారం దాడులు నిర్వహించినట్లు ప్యాపిలి ఎస్సై తెలిపారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ దాడులను నిర్వహించి నాటుసారా తయారీకి ఉపయోగించే రెండు వేల లీటర్ల ఊటను ద్వంసం చేసినట్లు పేర్కొన్నారు. అదే విధంగా 15లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. గ్రామాలలో నాటుసారా విక్రయాలు, తయారీ, అక్రమ మద్యం అమ్మకాలు, అసాంఘిక కార్యక్రమాల సమాచారాన్ని అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ దాడులలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాలం చెల్లిన.. ప్రైవేట్ బస్సులు

- వయస్సు మల్లినవారే డ్రైవర్లు
- ప్రమాదాలు జరిగితే ప్రాణాలు గాలికే
- ఒక బస్సు పై రెండు పర్మిట్లు?
- స్వలాభం కోసం కెపాసిటికి మించి ప్రయాణికుల తరలింపు
- ఇంత జరుగుతున్నా పట్టించుకోని ఎంవీఐ అధికారులు
- ప్రయాణీకుల సేఫ్టీ పట్టించుకునే నాథుడేలేరా
- నిబంధనలు పాటించని ప్రైవేట్ బస్సులపై కొరవడిన అధికారుల పర్యవేక్షణ?





(ఫైల్‌ఫోటో)

**ఆలూరు రూరల్, ఫిబ్రవరి5, ప్రభాతవార్త:**
ఆలూరు పట్టణంలో గత మూడు రోజుల క్రితం బసు ్స ప్రమాదం పై ఒక్కసారిగా ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. అదే అదుపుతప్పి బస్టాండ్ ప్రాంతంలో జరిగి ఉంటే ఎందరో ప్రాణాలు గాలిలో కలిసిపోయి ఉండేవని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆర్ఎస్ కాంపెక్స్ వద్ద జరిగిన ఈ ప్రమాదం రోజున ఆదివారం మిట్ట మధ్యాహ్నం కావడంతో షాప్‌లతోపాటు హోటళ్ల మూసి ఉండడంతో పెద్ద ప్రమాదం తప్పిందని అక్కడ ఉండే వ్యాపారస్తులు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి ప్రమాదం ఆలూరు పాత బస్టాండ్‌లో జరిగే ఉంటే రోడ్డు పక్కన ఉండే పండ్లు, పూలు, ఆకుకూరల అమ్మే వారు తమ వ్యాపారాలను సాగించుకుంటున్నారు. అంతేకాకుండా నేషనల్ హైవే కావడంతోపాటు ఇటు బళ్లారి, కర్నూలు, గుంతకల్, ఆదోని ఈ మార్గం మీదుగా అధిక వేగంగా వందలాది వాహనాలు తిరుగుతున్నాయి. అదుపుతప్పితే భారీ ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని అక్కడ ఉండే వ్యాపారస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. అయితే నూతన ఎస్ఐగా దిలీప్ కుమార్ బాధ్యతలు చేపట్టిన వెంటనే దృష్టి సారించి నెల క్రితమే ప్రమాదాలు జరుగుతాయోనని భావించి ముందస్తు చర్యగా పాతబస్టాండ్‌లో రోడ్డు సైడ్‌లో ఏర్పాటు చేసుకున్న వివిధ రకాల వ్యాపారస్తులతో మాట్లాడుతూ ఇది ఎప్పటికైనా ఇబ్బందికరమని మీరు వెంటనే వారపు సంతలో వ్యాపారాలు నిర్వహించుకోవాలని ఎస్ఐ ముందస్తుగా వారికి సూచించారు. దీంతో వ్యాపారస్తులు వారపు సంతలో తమకు స్థ లాలం దొరకవని తెలపడంతో పంచాయతీ అధికారులతో మాట్లాడి మీకు తగిన ఏర్పాట్లు చేస్తామని ఎస్ఐ వారికి హామీ ఇచ్చారు.

వయస్సు మల్లిన డ్రైవర్లు కాలం చెల్లిన బస్సులు నిత్యం ఆదోని నుంచి బళ్లారి, కర్నూలు నుంచి బళ్లారికి ఆంధ్ర నుండి దాదాపుగా నాలుగు ప్రైవేట్ బస్సులు అలాగే ఆదోని, మంత్రాలయం వరకు సుమారు పది ప్రైవేట్ బస్సులు నడుపుతున్నారు. ఇందులో కొన్ని కాలం చెల్లిన బస్సులు ఉన్నాయి. వయస్సు మల్లినవారిని డ్రైవర్‌గా నియమించుకొని బస్సు సర్వీసులు నడుపుతూ సంబంధిత బస్సు యజమానులు బస్సుకు ఎలాంటి ఫిట్‌నెస్ లేకపోయిన తమ ఆదాయమే ధ్యేయంగా ప్రయాణికులను, డ్రైవర్లను బలి చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఇంత జరుగుతున్నా రవాణా శాఖ అధికారులు మాత్రం పాసింగ్ సమయంలో మాత్రమే బస్సుకు సంబంధించిన ఇన్సు రెన్సు మరియు రోడ్డు ట్యాక్స్‌తోపాటు వాటి ఫిట్‌నెస్ చూస్తారు తప్ప మిగత సమయంలో తనిఖీలు చేస్తున్న దాఖలాలు లేవు. ఆలూరులో జరిగిన మీనాక్షి ట్రావెల్స్ బస్సు డ్రైవర్ ఉసేన్ సాహెబ్ వయస్సు 64 సంవత్సరాలు ఉండడంతో ఆయనకు వయస్సు రీత్యా కంటిచూపు, ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నాయో లేదో చూసుకోకుండా బస్సుకు డ్రైవర్‌గా పంపించడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. అయితే ఒకే పర్మిట్‌తో రెండు మూడు ప్రైవేట్ ట్రావెల్ బస్సు సర్వీసులు నడుతున్నట్లు మా దృష్టికి వచ్చిందని వాటిని కూడా తనిఖీ చేసి మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌కు సరెండర్ చేస్తామని ఆలూరు ఎస్ఐ దిలీప్ కుమార్ తెలిపారు.

# కోలాహలంగా..
# మధ్య నంది ఉత్సవం

**హోళగుంద ఫిబ్రవరి5, ప్రభాతవార్త:**
హోళగుంద మండల కేంద్రంలోని ప్రజలకు కొంగు బంగారం గా నిలిచిన హోళగుంద శ్రీ సిద్ధేశ్వర రథోత్సవం లో భాగంగా బుధవారం మహారథోత్సవానికి ముందుగా జరుపుకునే నంది ఉత్సవం సాయంత్రం భక్తుల కోలాహలాల నడుమ వైభవంగా జరిగింది. ఇందుకు ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజా పంపన్న గౌడ్, ఉత్సవ నిర్వాహకులు శివన్న గౌడ్ రాజా సిద్ధార్థ గౌడ్ హరీష్ గౌడులు ఆలయ పూజారుల చేత నంది ఉత్సవంలో భాగంగా నంది విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళహారతితో పూజను నిర్వహించారు. అనంతరం భక్తుల కోలాహలాల నడుమ ఎదురు బసవన్న గుడి వరకు నంది ఉచ్చాయాన్ని లాగి తిరిగి యథాస్థానానికి లాగే తిరిగి యధా స్థానానికి చేర్చారు. ఆ తరువాత భక్తులకు మంగళహారతి అందించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. తిరిగి నేడు అనగా గురువారం ఇదే సిద్దేశ్వర స్వామి రథోత్సవంలో భాగంగా గజ ఉత్సవం కూడా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.



# చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు ఎక్కడ..?

: అమలు చేయలేని పథకాలు ఎందుకు చెప్పావు
: ఇది ప్రజలను మోసం చేయడం కదా : ఆలూరు ఎమ్మెల్యే



**చిప్పగిరి, జనవరి, 05, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు సూపర్ సిక్స్ పథకాలు ఎక్కడ అమలు చేస్తున్నారు ప్రజలకు చెప్పాలని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పేర్కొన్నారు. బుధవారం చిప్పగిరిలో ప్రభాతవార్తతో అయినా మాట్లాడుతూ, ఎన్నికల్లో చేతకాని వాగ్దానాలు ప్రజలకు ఇచ్చి అధికారం వచ్చిన తర్వాత వాటిని మరచి ప్రజలను మోసం చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తగదని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలు చేతకానప్పుడు ఎందుకు హామీలు ఇచ్చావు అని ఆయన ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చుటలో, మాటతప్పదు మడమ తిప్పదు అన్నట్లు ప్రజలకు చేసి చూపించడం అన్నారు. చంద్రబాబు నాయుడుతో ప్రజలను మోసం చేయడం తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు. ఈ గ్రామంలో చూసిన త్రాగడానికి నీళ్లు దొరకవు కానీ బెల్ట్ షాపులు పెరిగిపోయి ఏరులై పారుతున్నాయి అన్నారు. నియంత్రణ ప్రభుత్వానికి పట్టదా అన్నారు. ఆలూరు నియోజకవర్గం లో ఎక్కడ చూసినా బెల్ట్ షాపులు ఏరులై పారుతున్నాయి అన్నారు. నియంత్రించాల్సిన అధికారులు ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. అక్కాచెల్లెమ్మలు నమ్మి ఓట్లు వేస్తే మోసం చేయడం తప్ప వాళ్లకు మేలు చేసింది లేదన్నారు. గ్రామాల్లో సరిగ్గా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటూ నరకయాతన పడుతున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. రోడ్లు వేయకుండా, ప్రజలను మభ్యపెడుతున్నారని ఇది ప్రజలు గమనిస్తున్నారు అన్నారు. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ప్రజలు గుణపాఠం కచ్చితంగా చెబుతారని పేర్కొన్నారు. అధికారులు రాజ్యాంగ విలువలను కాపాడాల్సింది పోయి, కూటమి నాయకులకు తొత్తులుగా పనిచేయుట రాజ్యాంగాన్ని, విలువలను పాటించకపోవడం వారి నిరంకుశత్వానికి కారణమన్నారు.

# ప్రజల శాంతిభద్రతల విషయంలో ఎవరిని ఉపేక్షించేది లేదు

## - పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**వెల్దుర్తి, ఫిబ్రవరి5, ప్రభాతవార్త**
ప్రజల శాంతిభద్రతల విషయంలో ఎవరిని ఉపేక్షించేది లేదని కర్నూలు జిల్లా నూతన ఎస్పీ విక్రాంత్‌పాటిల్ అన్నారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు తీసుకున్నాక మొదటిసారిగా వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌ను బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లో రికార్డులు పరిశీలించారు. నేరాల వివరాలను వెల్దుర్తి సర్కిల్ సిఐ మధుసూధన్‌రావును అడిగి తెలుసుకు న్నారు. పాత పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించి పోలీస్‌శాఖ నుంచి వచ్చిన (రక్షక్ పోలీస్)అనే ద్విచక్రవాహనాన్ని బాగు చేయించి వినియోగించుకోవాలని ఎస్సై అశోక్‌కు సూచించారు. పోలీస్‌స్టేషన్ పరిస రాలను జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఫాక్షన్ గ్రామాల గురించి, సిబ్బంది వివరాలను జిల్లా ఎస్పీ తెలుసుకున్నారు.

# వేతనదారులకు ఉపాధి పనులు కల్పించండి

## - ఎంఎస్‌ఎంఈ యూనిట్ల సర్వేను పూర్తిచేయండి : జిల్లా కలెక్టర్



**నంద్యాల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త ప్రతినిధి:**
జిల్లాలో ఉపాధి హామి పథకం కింద వేతనదారులకు పనులు కల్పించి నిర్ధేశించిన లక్ష్యాన్ని మార్చి 31లోపు పర్తిచేయాలని జిల్లా కలెక్టరు జి రాజకుమారి ఏపీడి, ఏపీఓలను అదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి విడియోకాన్ఫరెన్స్‌హాల్ నుండి విడియోకాన్ఫరెన్స్ ద్వారా ఉపాధి హామి లక్ష్యాల ప్రగతిని సమీక్షించారు. ఈసమావేశంలో డ్వామా ఇంచార్జీ పిడి భాస్కర్‌నాయుడు, జిల్లా పరిశ్రమల మేనేజర్ జవహార్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామి కింద వేతనదారులకు పనులు కల్పించి నిర్ధేసించిన లక్ష్యంలో పెండింగ్ ఉన్న 17లక్షల పనిదినాలను మార్చి 31వ తేదిలోపు పూర్తిచేయాలని ఎంపిడిఓ, ఏపిడి, ఏపిఓలను అదేశించారు. బేతంచెర్ల కొత్తపల్లి, ఆళ్లగడ్డ, బండిఆత్మకూరు తదితరమండలాల్లో ఉపాధి వేతనదారులకు పనులు కల్పించడంలో వెనకబడి ఉన్నారని పనితీరు మెరుగుపరుచుకొని అశించిన రితీలో ప్రగతి కనబరచాలని కలెక్టర్ అదేశించారు. లెబర్ బడ్జెట్ కింద వేతనదారులకు వందరోజులు పనిదినాలు కల్పించడంలో పూర్తిగా వెనకబడి ఉన్నారన్నారు. పనులు కల్పించే అవకాశం ఉన్న ప్రతి ప్రదేశంలో కూడ పనులు కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. పశుగ్రాసం విత్తనాల సాగుకు కూడ చేపట్టాలని కలెక్టరు సూచించారు. నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ అఫ్ ఇండియా బ్యాంకు ఖాతాదారులకు అధార్‌కార్డుతో అనుసంధానం చేయాలన్నారు. హౌస్ హోల్డ్ కింద 59 వేల మంది రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని వేగవంతంగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవలన్నారు. పెండింగ్‌లో ఉన్న 30 వేల ఎంఎస్‌ఎంఈ యూనిట్ల సర్వే ప్రక్రియను కూడ వేగంగా పూర్తిచేయాలన్నారు.